# రెండు నెలల గ్రహశకలమే .. చిన్ని చందమామ




## భారత్ జెన్ ప్రాజెక్టు

- భారత్ జెన్ ప్రాజెక్టు(BharatGen project)ను కేంద్ర ప్రభుత్వం 30.09.2024న ప్రారంభించింది.
- వివిధ భారతీయ భాషల్లో పౌరులకు జనరేటివ్ ఏఐ (కృత్రిమ మేధ)ను అందుబాటులోకి తీసుకురావడం దీని లక్ష్యం.
- ప్రపంచంలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో రూపొందిన తొలిరోజు ప్రాజెక్టు ఇదేనని కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.
- ఇంటర్ డిసిప్లినరీ సైబర్-ఫిజికల్ సిస్టమ్ (ఎన్ఎం-ఐసీపీ ఎస్)పై నేషనల్ మిషన్ కింద ఐఐటీ బొంబాయి నేతృత్వంలో రూపొందిన ఈ ప్రాజెక్టు జనరేటివ్ ఏఐ వ్యవస్థలను రూపొందిస్తుంది.
- ఈ వ్యవస్థలు వివిధ భారతీయ భాషల్లో నాణ్యమైన సమాచారాన్ని అందిస్తాయి.

## 'కృషి' పథకాలకు కేంద్రమంత్రివర్గం ఆమోదం

- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద అమల్లో ఉన్న 18 పథకాలను హేతుబద్ధీకరించి రెండు పథకాల పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది.
- సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఆ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, స్వయం సమృద్ధి కోసం ఆహార భద్రత సాధించడానికి కృషి ఉన్నతి యోజన పథకాలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- ఈ రెండు పథకాలకు కేంద్రప్రభుత్వం రూ.1,01,321.61 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో, రూ.57,074 కోట్లను RKVY కింద, రూ.44,246 కోట్లను KY కింద కేటాయించనుంది.
- దీంట్లో కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత వ్యయం రూ.69,088 కోట్లు కాగా, రాష్ట్రాలది రూ.32,232 కోట్లు.
- ఈ 18 పథకాల హేతుబద్ధీకరణ ద్వారా రాష్ట్రాల వ్యవసాయ రంగానికి సంబంధించి సమగ్ర వ్యూహ పత్రాన్ని సిద్ధం చేసేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ అవకాశాన్ని ఇచ్చింది. ఒకే విధమైన రెండు పథకాల (డూప్లికేషన్)కు ఇకపై ఉండదని కేంద్ర వ్యవసాయ శాఖ వివరించింది.





కరెంట్ అఫైర్స్

- సౌర కుటుంబంలోని ''అర్జున ఆస్టాయిడ్ బెల్ట్'' నుంచి వచ్చిన 2024 PT5 అనే గ్రహశకలం 53 రోజుల పాటు భూకక్ష్యలో తిరుగుతుంది. అయితే, ఇది భూమి చుట్టూ పూర్తిగా పరిభ్రమించదు. కేవలం తాను తిరిగే కక్ష్యను కొంత మార్చుకుంటుంది. భూమి దాని భ్రమణాన్ని స్వల్పంగా మార్చుతుంది. తరువాత ఈ గ్రహశకలం తనదైన దారిలో వెళ్లిపోతుంది.
- ప్రస్తుతం భూమికున్న సహజ ఉపగ్రహం చందమామలానే ఈ గ్రహశకలం భూమికి సుమారు రెండు నెలల పాటు మినీ చంద్రుడిగా ఉండనుంది.
- అప్పుడప్పుడు, ఇలాంటి గ్రహశకలాలు భూమికి 28 లక్షల మైళ్ల (45 లక్షల కిలోమీటర్లు) దూరం వరకు వస్తూ ఉంటాయి.
- ఈ గ్రహశకలాలు గంటకు 3,540 కిలోమీ

## భూమికి మరో చంద్రుడు (మినీ మూన్)

టర్ల వేగంతో కదిలేటప్పుడు భూ గురుత్వాకర్షణ శక్తి వాటిపై బలమైన ప్రభావం చూపుతుంది.

- దీని పరిమాణం చంద్రుడితో పోలిస్తే 3,50,000 రెట్లు చిన్నది. చంద్రుడి వ్యాసం 3476 కి.మీ., మినీ చంద్రుడి వ్యాసం కేవలం 10 మీటర్లు మాత్రమే.
- సాధారణంగా ఇది కంటికి కనిపించదు. ప్రత్యేకమైన టెలిస్కోప్‌లతో చూడాలి.
- అది కూడా తెల్లవారుజామున 1.30 గంటల తర్వాత దాన్ని గుర్తించవచ్చు.
- ఈ గ్రహశకలం భూమిని ఢీ కొట్టదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.
- అమెరికన్ ఆస్ట్రోనామికల్ శాస్త్రవేత్తలు 2024 PT5 కక్ష్య లక్షణాలు 'అర్జున ఆస్టాయిడ్ బెల్ట్' నుంచి వచ్చిన గ్రహశకలాలను పోలి ఉన్నాయని చెప్పారు.
- అర్జున అనేది సౌరవ్యవస్థలోని గ్రహశకలాల ప్రత్యేక సమూహం.
- ఖగోళ శాస్త్రవేత్త రాబర్ట్ హెచ్. మెక్‌నాట్ 1991, నవంబర్ 1న ఆస్ట్రేలియాలోని సైడింగ్ స్ప్రింగ్ అబ్జర్వేటరీలో 1991 VG' అనే గ్రహశకలాన్ని కనుగొన్నప్పుడు, ఈ ఆస్టాయిడ్ బెల్ట్‌కి మహాభారతంలోని ప్రముఖ పాత్ర అర్జునుడి పేరు పెట్టారు. దీన్ని అంతర్జాతీయ ఖగోళ సంఘం (IAU) అధికారికంగా ఆమోదించింది.
- భూమి చుట్టూ చిన్న చంద్రుడు కనిపించడం ఇదే తొలిసారి కాదని ఇంతకుముందు 1997, 2013, 2018లో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.
- కొన్ని మినీ మూన్స్ మరోసారి కూడా దర్శనమిస్తుంటాయి. 2021 ఎన్ఎక్స్1 గ్రహశకలం 1981లో మినీమూన్‌గా మారింది, తిరిగి 2022లోనూ ఇది కనిపించింది.
- ఈ చిన్నచందమామ ఇప్పుడు కనిపించకపోయినా 2025లో మరోసారి భూ కక్ష్యలోకి వస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

## పీఎం ఇంటర్న్‌షిప్ పథకం

- యువతలో ఆయా ఉద్యోగాలు చేసేంత నైపుణ్యాలు లేకపోవడంతో ఉద్యోగాలు రావటం లేదు.
- ఈ నేపథ్యంలో దేశంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి ఈ సమస్యను పరిష్కరించే దిశగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన పీఎం ఇంటర్న్‌షిప్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2024, అక్టోబర్ 3న పైలట్ ప్రాతిపదికన ప్రారంభించింది.

**పథకం లక్ష్యం**

- వచ్చే ఐదేళ్లలో 21-24 సంవత్సరాల వయసులో ఉన్న కోటి మంది యువతీయువకులకు.. టాప్-500 కంపెనీల్లో ఏడాదిపాటు క్షేత్రస్థాయిలో పని నేర్చుకునే అవకాశం కల్పించడం.
- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద.. గడిచిన మూడేళ్లలో చేసిన వ్యయం ఆధారంగా టాప్-500 కంపెనీలను కేంద్రప్రభుత్వం గుర్తించి, వాటి ద్వారా యువతకు ఈ పథకం కింద ఇంటర్న్‌షిప్ సౌకర్యాన్ని కల్పించనుంది.
- ఇంటర్న్‌గా ఉన్న సమయంలో అభ్యర్థులకు నెలకు రూ.5000 చొప్పున స్టైపెండ్, దానికి అదనంగా వన్‌టైమ్ గ్రాంట్ కింద రూ.6000.. మొత్తం కలిపి ఏడాదికి రూ.66 వేల ఆర్థికసాయం అందుతుంది.
- ఇంటర్న్‌లకు ప్రతి నెలా ఇచ్చే రూ.5 వేలల్లో రూ.4,500ను కేంద్రం భరిస్తుంది.
- రూ.800 కోట్ల ఖర్చుతో ప్రారంభించిన ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద 2025, మార్చి 31తో ముగిసే ఈ ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల మందికి డిసెంబరు 2 నుంచి ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించనున్నారు.

**అర్హత**

- హైస్కూల్, హయ్యర్ సెకండరీ స్కూల్ విద్యలో ఉత్తీర్ణులైనవారు, ఐటీఐ సర్టిఫికెట్ ఉన్నవారు, పాలిటెక్నిక్ విద్యాసంస్థల నుంచి డిప్లొమా పొందినవారు, బీఏ, బీఎస్సీ, బీకాం, బీసీఏ, బీబీఏ, బీఫార్మా వంటి డిగ్రీలు పొందిన పట్టభద్రులు దరఖాస్తుకు అర్హులు.

## 5 భాషలకు శాస్త్రీయ హోదా

- కేంద్ర కేబినెట్ ఐదు భాషలకు (మరాఠీ, బెంగాలీ, పాళీ, ప్రాకృతం, అస్సామీ) కొత్తగా శాస్త్రీయ హోదా (క్లాసికల్ స్టేటస్)ని కల్పించింది. దీంతో, శాస్త్రీయ హోదా పొందిన భాషల సంఖ్య ప్రస్తుతం 6 నుంచి 11కి చేరింది.
- 2014లో నాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ మరాఠీ భాష నిపుణులతో కమిటీని ఏర్పాటు చేశారు.
- ఈ కమిటీ, మరాఠీ భాషకు క్లాసికల్ హోదా ఇవ్వడానికి అన్ని ప్రమాణాలు కలవని నివేదికను కేంద్రానికి పంపించింది.

**కొన్ని ముఖ్యాంశాలు**

- కేంద్రం తొలిసారి 2004, అక్టోబర్ 12న ప్రాచీన భాష కేటగిరీని ప్రవేశపెట్టింది. తమిళం మొదటి క్లాసికల్ లాంగ్వేజ్‌గా ప్రకటించారు.
- 2005లో సంస్కృతం, 2008లో కన్నడ, తెలుగు భాషలు, 2013లో మలయాళం, 2014లో ఒడియాకు ప్రాచీన భాష హోదా దక్కింది.
- భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో జాబితా చేయబడిన 22 భాషలు అస్సామీ, బెంగాలీ, బోడో, డోగ్రీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, కొంకణి, మైథిలీ, మలయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంస్కృతం, సంతాలి, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ. వీటిలో 11 భాషలకు శాస్త్రీయ హోదా దక్కింది.

**భాష శాస్త్రీయ హోదా పొందడానికి ఉండాల్సిన ప్రమాణాలు**

- 1500-2000 సంవత్సరాల కాలం నాటికి సంబంధించి ప్రాథమిక గ్రంథాలు లేదా చరిత్ర ఉండాలి.
- భాష తప్పనిసరిగా ప్రాచీన సాహిత్యం లేదా ఈ భాషను మాట్లాడే వారిచే విలువైన వారసత్వంగా పరిగణించబడే గ్రంథాలను కలిగి ఉండాలి.
- భాష సాహిత్య సంప్రదాయం అసలైనదిగా ఉండాలి, మరో భాష సంప్రదాయం నుంచి ఉద్భవించకూడదు.
- సంప్రదాయ భాష, దాని సాహిత్యం దాని ఆధునిక రూపానికి భిన్నంగా ఉండాలి.
- సంప్రదాయ భాష, దాని తరువాతి రూపాలు లేదా ఉత్పన్నాల మధ్య సంభావ్య విరామం ఉండాలి.
- ఒక భాషకు పద్యభాగంతో పాటు గద్యభాగం కూడా ఉండాలి.







మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్


## విద్య, ఉద్యోగ సమాచారం

### హైదరాబాద్ ఐఐటీలో...

**హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, గ్రేడ్-1/2 అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** ఏఐ, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్, లిబరల్ ఆర్ట్స్, కెమికల్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఫిజిక్స్, డిజైన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 1
- **వెబ్‌సైట్:** https://iith.ac.in

### కోల్ ఇండియాలో...

**కోల్ ఇండియా లిమిటెడ్‌లో ఎంటీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 640
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ
- **విభాగాలు:** మైనింగ్, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, సిస్టమ్, ఈసీఈ
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత బ్రాంచీలో డిగ్రీ లేదా బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతోపాటు గేట్-2024లో అర్హత సాధించి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 28
- **వెబ్‌సైట్:** https://www.coalindia.in

### ల్యాబ్ ట్రెయినీలు...

**కొచ్చిలోని ది మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** ల్యాబ్ ట్రెయినీ (కెమికల్)
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 31
- **వెబ్‌సైట్:** www.mpeda.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ చేసిన చట్టం ప్రకారం ముల్కీ అంటే?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

**ఆధునిక తెలంగాణ చరిత్ర**

అక్టోబర్ 26 తరువాయి

**28. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ. కేశవరావు కొరాట్కార్ నిజాం కాలంలో హైకోర్టు జడ్జిగా పనిచేశారు
బి. కేశవరావు కొరాట్కార్ సుదీర్ఘకాలం ఆర్య సమాజ్ అధ్యక్షులుగా పనిచేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**29. 1952 ఎన్నికల్లో హైదరాబాద్ శాసనసభకు ఎన్నికైన నాయకులను వారి నియోజకవర్గాలతో జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. మందుముల నరసింగరావు | 1. షాద్‌నగర్ |
| బి. సురవరం ప్రతాపరెడ్డి | 2. కల్వకుర్తి |
| సి. పల్లెర్ల హనుమంతు | 3. వనపర్తి |
| డి. బూర్గుల రామకృష్ణారావు | 4. మహబూబ్ నగర్ |

1) ఎ-2, బి-3, సి-4, డి-1 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4 4) ఎ-1, బి-2, సి-3, డి-4

**30. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. విజ్ఞాన చంద్రిక మండలిని 1908లో హైదరాబాద్ నుంచి మద్రాసుకు తరలించారు
బి. విజ్ఞాన చంద్రిక మండలిని 1914లో మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తరలించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**31. కింది వాటిలో మఖ్దూం మొహియుద్దీన్ రచనలను గుర్తించండి.**
ఎ. హోష్ కె నఖున్
బి. సుర్ఖ్ సవేర సి. ఇంతేజార్
డి. తెలంగాణ
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

**32. కింది వాటిలో వట్టికోట ఆళ్వార్ స్వామికి సంబంధించి సరికానిది గుర్తించండి.**
1) తెలుగు తల్లి అనే పత్రికను నిర్వహించారు
2) గుమస్తా సంఘాన్ని స్థాపించారు
3) రిక్షా కార్మికుల సంఘానికి నాయకత్వం వహించారు
4) తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి అమరుడయ్యారు

**33. కింది వాటిలో రచయిత, వారి రచనలను జతపరచండి.**
ఎ. రావి నారాయణ రెడ్డి 1. రంగనాథ రామాయణం
బి. తిరుమల రామచంద్ర 2. దాశరథి శతకం
సి. గోన బుద్ధారెడ్డి 3. వీర తెలంగాణ నా అనుభవాలు
డి. కంచర్ల గోపన్న 4. హంపి నుంచి హరప్పా వరకు
1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**34. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు సంబంధించి భారత ప్రభుత్వం 1950లో జారీ చేసిన ఫర్మానా ప్రకారం కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. నిజాం కుటుంబ సభ్యుల సౌకర్యాల తొలగింపు
బి. వారసత్వ హక్కుతో పాటు బిరుదుల కొనసాగింపు
సి. ఏటా రాజాభరణం చెల్లింపు
డి. వ్యక్తిగత స్థిరాస్తుల, చరాస్థులు, షేర్లు, సెక్యూరిటీలపై పూర్తి హక్కు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**35. 1949, ఫిబ్రవరి 6న విడుదలైన ఫర్మానా ప్రకారం కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. నిజాం సొంత భూములు సర్ఫేఖాస్‌ను స్వాధీనం చేసుకున్నారు
బి. హోలిసిక్కా నాణేలు రద్దు చేశారు
సి. శుక్రవారాన్ని సెలవు దినంగా ప్రకటించారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

**36. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. 1950లో హైదరాబాద్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిపై ఎ.డి. గోర్వాల కమిటీ నివేదిక సమర్పించింది
బి. 1949లో కేరళకు చెందిన ఎం.కే. వెల్లోడిని హైదరాబాద్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియమించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైవేవీ కావు


**37. కింది పేర్కొన్న పత్రికలు, వాటి సంపాదకులను జతపరచండి.**
ఎ. గోలకొండ 1. శ్రీనివాసరావు
బి. ఫయాం 2. సురవరం ప్రతాపరెడ్డి
సి. కాకతీయ 3. షోయబుల్లా ఖాన్
డి. రయ్యత్ 4. ఉద్ధవ్ రావ్
1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**38. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
ఎ. 1952లో హైదరాబాద్ రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 93 స్థానాలు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది
బి. హైదరాబాద్ రాష్ట్రానికి మొదటి చివరి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పనిచేశారు
సి. కమ్యూనిస్టులు పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో పోటీ చేసి 52 స్థానాలు గెలుచుకున్నారు
1) ఎ 2) బి
3) సి 4) పైవన్నీ సరైనవే

**39. ఎం.కె వెల్లోడి మంత్రి మండలికి సంబంధించి కింది మంత్రులను వారి శాఖలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. సీవీఎస్ రావు | 1. వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ |
| బి. బూర్గుల రామకృష్ణారావు | 2. వైద్యం, స్థానిక సంస్థల శాఖ |
| సి. వినాయక రావు విద్యాలంకార్ | 3. వాణిజ్య, ఆర్థిక శాఖ |
| డి. పూల్ చంద్ గాంధీ | 4. విద్య, ఎక్సైజ్ రెవెన్యూ శాఖ |

1) ఎ-3, బి-4, సి-1, డి-2 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-3, సి-4, డి-1 4) ఎ-1, బి-2, సి-3, డి-4



**40. బూర్గుల రామకృష్ణారావు మంత్రి మండలిలో పనిచేసిన వివిధ మంత్రులు, వారి శాఖలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. వినాయకరావు విద్యాలంకార్ | 1. ఎక్సైజ్, అటవీశాఖ |
| బి. వల్లూరి బసవరాజు | 2. కార్మిక శాఖ |
| సి. కేవీ రంగారెడ్డి | 3. వాణిజ్య, పరిశ్రమల శాఖ |
| డి. మర్రి చెన్నారెడ్డి | 4. వ్యవసాయం, ప్లానింగ్ శాఖ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**41. భూదానోద్యమం గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. 1951, ఏప్రిల్ 18న నల్లగొండ జిల్లా పోచంపల్లి భూదాన ఉద్యమం ప్రారంభమైంది
బి. భూదాన ఉద్యమాన్ని వినోబాభావే ప్రారంభించారు
సి. మొదటిసారి వెదిరె రామచంద్రారెడ్డి అనే భూస్వామి భూదానం చేశారు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) పైవన్నీ సరైనవే

**42. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. భూదాన ఉద్యమంలో సేకరించిన భూములను పర్యవేక్షించడానికి హైదరాబాద్ భూదాన యజ్ఞ సమితి ఏర్పాటు చేశారు
బి. ఈ సమితికి ఉమ్మెత్తుల కేశవరావు కోఆర్డినేటర్‌గా కేతిరెడ్డి కోదండ రామిరెడ్డి, లక్ష్మీబాయిలను సభ్యులుగా నియమించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**43. బూర్గుల రామకృష్ణారావు రచనలకు సంబంధించి సరికానిది?**
1) పండిత రాజా పంచామృతం
2) తెలుగు సాహిత్యంలో ప్రాచీన యుగకర్తలు
3) సారస్వత ముక్తావళి
4) బూర్గుల శతకం

**44. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. మొదటి సాలార్‌జంగ్ కాలంలో నాన్ ముల్కీలు ఎక్కువగా ఉత్తర భారతదేశం నుంచి వచ్చారు
బి. రెండో సాలార్‌జంగ్ కాలంలో నాన్ ముల్కీలు ఉర్దూను రాజా భాష చేయాలని డిమాండ్ చేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండూ కావు

**45. 1919లో నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ చేసిన చట్టం ప్రకారం ముల్కీ అంటే?**
ఎ. స్థానికులకు జన్మించిన వారు
బి. ముల్కీలను వివాహం చేసుకున్న మహిళలు
సి. నిజాం ప్రభుత్వంలో 15 సంవత్సరాలకు పైగా ఉద్యోగం చేస్తున్న వారు, వారి కుటుంబ సభ్యులు
డి. హైదరాబాద్‌లో 15 ఏళ్లుగా ఉంటూ స్వస్థలాలకు తిరిగి వెళ్లమని ఆఫ్ డేవిడ్ సమర్పించిన వారు
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**46. ముల్కీ హక్కుల కోసం పోరాడిన సంస్థలు అవి స్థాపించిన సంవత్సరాలను సరిగా జతపరచండి.**
ఎ. ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ 1. 1935
బి. సొసైటీ ఆఫ్ యూనియన్ అండ్ ప్రోగ్రెస్ 2. 1920
సి. నిజాం సబ్జెక్ట్ లీగ్ 3. 1927
డి. మజ్లీస్ ఎ ఇత్తే హదుల్ ముస్లిమన్ 4. 1926
1) ఎ-2, బి-4, సి-1, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**47. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. హైదరాబాద్ హితరక్షణ సమితిని ఎం.రామాచారి స్థాపించారు
బి. 1930లో బారిస్టర్ శ్రీకృష్ణ హైదరాబాద్ అసోసియేషన్‌ను స్థాపించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**48. రాజ్యాంగ సవరణల కోసం నిజాం నియమించిన కమిటీలను గుర్తించండి.**
ఎ. పండిట్ సుందర్ లాల్ కమిటీ
బి. జయభారత్ రెడ్డి కమిటీ
సి. బాల ముకుంద్ కమిటీ
డి. అరవముడు అయ్యంగార్ కమిటీ
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) బి, సి, డి

**49. హైదరాబాద్ హైదరాబాదీలకే అని నినాదం ఇచ్చిన సంస్థ ఏది?**
1) నిజాం సబ్జెక్ట్ లీగ్
2) స్టూడెంట్స్ ఆఫ్ యూనియన్ అండ్ ప్రోగ్రెస్
3) ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్
4) ఎంఐఎం

**50. 1952 ముల్కీ ఉద్యమం ప్రభావం కానిది?**
1) స్థానిక ఉద్యోగాలు స్థానికులకే దక్కాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసింది
2) 1919లో చివరి నిజాం జారీ చేసిన ఫర్మాన రద్దు కావడం
3) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర వాంఛ బలపడింది
4) సీమాంధ్ర ఆధిపత్యాన్ని నిరసించింది

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 28.3 | 29.1 | 30.3 | 31.4 | 32.4 |
| 33.1 | 34.3 | 35.1 | 36.3 | 37.1 |
| 38.3 | 39.1 | 40.3 | 41.4 | 42.3 |
| 43.4 | 44.3 | 45.4 | 46.1 | 47.3 |
| 48.3 | 49.1 | 50.2 | | |




డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్